సత్తివానిపాలెం లక్ష్మీసాగర్ చెరువులో ఆక్రమణలు

విశాలాంధ్ర-పెందుర్తి : జీవీఎంసీ 88 వ వార్డు సత్తివానిపాలెం వుడా లేఅవుట్ లక్ష్మీ సాగర్ చెరువులో ఆక్రమణలు జోరుగా సాగుతున్నాయని అక్కడి ప్రజలు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. గతంలో చెరువు ఆక్రమణకు గురికాగా ప్రజల ఫిర్యాదులతో పాటు మీడియాలో కథనాలు వెలువడగా స్పందించిన అధికారులు ఆక్రమణలను తొలగించారు. ఇప్పుడు శని ఆదివారాలు సెలవు రోజులు కావడంతో ఆక్రమణదారులు మళ్లీ చెరువులో కబ్జాకాండకు తెర లేపారని ప్రజలు చెప్పారు. దీనిపై సోమవారం జరిగే గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలియజేశారు. లక్ష్మీ సాగర్ చెరువు రక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ నియామకం

విశాలాంధ్ర-భీమిలి : భీమిలి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ నియామకాన్ని గురువారం రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ విడుదల చేసింది. ఈ కమిటీకు గౌరవ అధ్యక్షునిగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వ్యవహరిస్తారు. చైర్మన్గా కురిమిన రామస్వామినాయుడు, వైస్ చైర్మన్గా గా పిన్నింటి జగన్నాధం నియమితులయ్యారు. సభ్యులుగా చేట్ల రమాదేవి, గుడ్డాల కృష్ణ, కాళ్ల శ్రీనివాసరావు, కంది లక్ష్మినారాయణ, కరి మిరెడ్డి లక్ష్మి, కేశం గురుమూర్తి, కుప్ప రామలక్ష్మి, మారికి నూకరాజు, ఉప్పాడ గౌరి, వాళ్ల నం దిని, అనుములశెట్టి సత్య కామేశ్వరరావు, వసం త శ్యామల, పగడాల గురునాయుడు నియమించ బడ్డారు. వీరితో పాటు వేములవలస పీఏసీఎస్ పీఐసీ, వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్, జీవీఎంసీ మేయర్, జిల్లా వ్యవసాయ, వాణిజ్య, మార్కెటింగ్ అధికారి సభ్యులుగా ఉంటారు.

అశోక్ గజపతిరాజును కలసిన సింహాచలం దేవస్థానం ఈఓ

విశాలాంధ్ర-సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతి రాజు ను ఇంచార్జ్ కార్యనిర్వహణాధికారి వి త్రినాధరావు, మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. పిదప ఇటీవల జరిగిన గిరిప్రదక్షిణ ఎటువంటి ఇబ్బందులు లేకుండా విజయవంతం జరిగిందని ఈఓ ధర్మకర్తకు తెలిపారు. ఈఓ వెంట ప్రధాన అర్చకులు జి.శ్రీనివాసాచార్యులు, వేద పండితులు, డిఇ రామరాజు (హరి), నాయుడు తదితరులు ఉన్నారు.

మేయర్ పీలా శ్రీనివాసరావుకు కార్పొరేటర్ ముమ్మన కృతజ్ఞతలు

విశాలాంధ్ర-పెందుర్తి : జీవీఎంసీ 95వ వార్డులోని వివిధ ప్రాంతాలలో 14 అభివృద్ధి పనులుకు గాను 5.57 కోట్ల రూపాయలు విశాఖ నగరపాలక సంస్థ ద్వారా నిధులు మంజూరు చేసిన గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం మేయర్ నివాసానికి వెళ్లిన కార్పొరేటర్, ఆయనను శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి సహకరించిన మేయర్ పీలా శ్రీనివాసరావుకు, పెందుర్తి నియోజకవర్గం శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

మాజీ సర్పంచ్ జోగినాయుడును సత్కరించిన ఎమ్మెల్యే గంటా

విశాలాంధ్ర-తగరపువలస:భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావును గురువారం ఉదయం విశాఖపట్నం ఎంవీపీ కాలనీలో ఆయన స్వగృహంలో భీమిలి రూరల్ మండలం లక్ష్మీపురం మాజీ సర్పంచ్ కరుభక్త జోగినాయుడు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాదు తాతినాయుడు మజ్జివలస మాజీ ఎంపిటిసిలు మొకర పైడినాయుడు కనకల వెంకటరావు లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ బమ్మిడి బంగారు నాయుడు లక్ష్మీపురం గ్రామపంచాయతీలో గల వివిధ సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే అన్ని అభివృద్ధి పనులుకు ప్రణాళికలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ 75 సంవత్సరాలు వయసులో కూడా గ్రామాభివృద్ధి పై నిరంతరం పని చేస్తున్న మాజీ సర్పంచ్ కరుభక్త జోగి నాయుడును ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సాలువ సత్కరించి అభినందించారు.

తహసిల్దార్‌ను కలిసిన మాల మహానాడు సభ్యులు

విశాలాంధ్ర-ఆనందపురం : ఇటీవలే భీమిలి పట్నం నుంచి ఆనందపురం మండలం నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించిన సూరిశెట్టి శ్రీనుబాబును మాల మహానాడు వ్యవస్థాపక సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. మాలమహానాడు వ్యవస్థాపక కార్యదర్శి భాగం గోపాలరావు మాట్లాడుతూ మండలంలో దళితులకు సంబంధించి చాలా భూ సమస్యలు ఉన్నాయని సత్వరమే పరిష్కారం చేయాలని, ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర మాల మహానాడు కన్వీనర్ శివ, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, భీమిలి మాలమహానాడు కన్వీనర్ సన్నిబాబు, సభ్యులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో సురక్షితంగా రాష్ట్ర ప్రజలు

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

విశాలాంధ్ర-భీమిలి : యువతకు ఉపాధి, మహిళల రక్షణ, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కల్పనగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సూచనలమేరకు భీమిలి జోన్ 3వ వార్డు రెల్లివీధిలో గంటా నూకరాజు ఆధ్వర్యంలో సుపరిపాలన - ముందడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి, రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమంను వివరించారు. వైసిపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కానీ కూటమి సర్కార్ ఏర్పడిన తర్వాత మహిళల రక్షణ కోసం హెూమ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారని అన్నారు. కొత్త టెక్నాలజీతో ప్రజలకు రక్షణ కవచాలుగా పోలీస్ వ్యవస్థ పనిచేస్తుందని అన్నారు. అదేవిదంగా ఎన్నికల హామీల్లో భాగంగా ఆగస్టు నెల నుండి రాష్ట్రంలో ఉండే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అమలు చేస్తున్నామని సాక్ష్యాత్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని అన్నారు. యువతకు ఉద్యోగాల కల్పన, కుల వృత్తులు చేసుకొనే వారికి సబ్సిడీపై పనిముట్లు అందించడం, పెంచిన ఫించన్లతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. విద్యాశాఖ మంత్రిగా లోకేష్‌బాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతీ తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్‌కుమార్, వాడమొదలు సత్యారావు, కుప్పిల గురుమూర్తి, జలగడుగుల మురళి, గూడుపు రాజు, కొక్కిరి అప్పన్న, అర్ధపాకల గురునాధ్, నొల్లి రమణ, కుప్పిల దుర్గ, అప్పికొండ నూకరాజు, నెక్కెళ్ళ వెంకటరావు, వియ్యపు పోతురాజు, పైడిపల్లి నర్సింగరావు, శీరపు మహేష్, కర్రి శివ, కందుల సుందర్ రావు, యానాపు శ్రీను, అల్లిపిల్లి సతీష్, వియ్యపు నాయుడు, రేగాని శంకర్, మట్టా కొండ, సంజీవరావు, జగన్నాదం, నెక్కెళ్ళ వెంకటరావు, సన్నిబాబు, సూరాడ పరదేశి, తిరుపతిరావు, సత్యం, దౌలపలి హరీష్, చింతకాయల అశోక్ మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

భక్త జనంతో పోటెత్తిన సింహాద్రి

విశాలాంధ్ర- సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి దర్శనంకు భక్తులు పోటెత్తారు. శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ ఆదేశాల మేరకు సహాయ కార్య నిర్వహణాధికారి వాడ్రేవు రమణమూర్తి భక్తులకు కావలసిన సౌకర్యాలను పర్యవేక్షించి పంపిణీ చేయించారు. ఆలయం, ప్రసాద కౌంటర్లు, గోపురం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా శానిటేషన్ పనులను పరిశీలించారు. ఏఈఓ రమణమూర్తి, పిల్లా శ్రీనివాసు, పర్యవేక్షణ అధికారి రమణ, త్రిమూర్తులు, రాజలక్ష్మి, సత్యవాణి, నర్సింగరావు తదితరులు భక్తులకు కావలసిన సౌకర్యాలపై దృష్టి సారించి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు.

విశాఖలో సందడి చేసిన శ్రీలీల

స్వాతి షాపింగ్ మాల్ ప్రారంభం

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : ప్రముఖ పాన్ ఇండియా సినీ తార విశాఖలో సందడి చేశారు. తన హావభావాలతో అభిమానులకు అభివాదం చేస్తూ ఆకట్టుకుంటున్నారు. జగదాంబ జంక్షన్లో స్వాతి షాపింగ్ మాల్ ను ఆమె ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. మేయర్ పీలా శ్రీనివాసరావు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌తో కలిసి సంయుక్తంగా స్వాతి మాల్ను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ నటి శ్రీలీల మాల్లో కలియ తిరుగుతూ వస్త్రాల నాణ్యతను పరిశీలించారు.కొన్ని చీరలు ఎంపిక చేశారు. తక్కువ ధరలో నాణ్యమైన వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం అగ్గి పెట్టె చీరను ఆవిష్కరించారు. గత 50 ఏళ్లుగా కుటుంబాల ఆకాంక్షలకు అనుగుణంగా, అందరి అభిరుచులకు తగ్గట్లు వస్త్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఫ్యామిలీ మొత్తం ఒకే చోట తక్కువ ధరల్లో నాణ్యమైన వస్త్రాల్ని అందించడం స్వాతి షాపింగ్ మాల్ ప్రత్యేకత అంటూ యాజమాన్యాన్ని అభినం దించారు. సంస్థ అధినేత రమణబాబు మాట్లాడుతూ నాలుగు తరాలుగా వస్త్ర వ్యాపార రంగంలో సేవ లందిస్తున్నామని, 50ఏళ్లగా ఎవరూ చేయని విధంగా అగ్గిపెట్టెలో ఆరు గజాల పట్టు చీర తయారు చేస్తున్నట్టు తెలిపారు. అందరికీ.. అందుబాటు ధరల్లో నాణ్యమైన దుస్తులతోపాటు అనేక వెరైటీలతో సరసమైన ధరలకే అందించటం తమ ప్రత్యేకత అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరశు రామరాజు తదితరులు పాల్గొన్నారు. సినీనటి శ్రీలీలను చూసేందుకు. అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఉత్సాహంగా అండర్-15 ఓపెన్ అండ్ గర్ల్స్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలు

విశాలాంధ్ర-పెందుర్తి : ఏపి స్టేట్ అండర్ 15 ఓపెన్ అండ్ గర్ల్స్ చదరంగం ఛాంపియన్ షిప్ -2025 పోటీలు నగరంలోని బివికే కాలేజ్ ద్వారకా నగర్ వేదికగా ఉత్సాహంగా సాగుతున్నాయి. ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాండిడ్ నైట్స్ చెస్ అకాడమీ, ఆదిత్య చెస్ అకాడమీ సంయుక్తంగా 60 వేలు నగదు ప్రోత్సాహకంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలో గెలిచి నిలిచిన మొదటి నాలుగు స్థానాల్లో ఓపెన్, గర్ల్స్ ఏపి స్టేట్ క్రీడాకారులు నవంబర్ 2-10 న లక్నో వేదికగా జరిగే జాతీయ అండర్-15 చదరంగ చాంపియన్షిప్-2025 కి ఏపి స్టేట్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మదర్ పట్నాయక్ డైరెక్టర్ ఎస్సెంట్ క్లాసెస్. నిరాజ్ కుమార్ సంపతి, కరస్పాండెంట్, శివ శివాని స్కూల్, నాగేశ్వరరావు డైరెక్టర్ అసెంట్, ఏ సురేష్ ప్రెసిడెంట్ ఏసి ఎ, కే జగదీష్ సెక్రటరీ ఏసీఏ ఫణి కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ సి ఎ. ప్రత్యేక అతిథి కె వి శర్మ, డాక్టర్ రంగాల బాబురావు, ప్రెసిడెంట్ ఏవిసిఎ. ఎస్ మణికంఠ రావు, సెక్రటరీ ఏవి సి ఎ వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ ఏ సి ఏ, జ్యోతి వెలిగించి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో 20 జిల్లాల నుండి 298 మంది క్రీడాకారులు పాల్గొన్నారవి, 134 మంది విశాఖ క్రీడాకారులు ఉన్నారని నిర్వాహకులు తెలిపారు. ముఖ్య అతిథిగా ఉమా దార్ నాయక్, డైరెక్టర్ అసెంట్ క్లాసెస్ ప్రత్యేక అతిథి కె వి వి శర్మ, మొదటి ఎత్తు వేసి పోటీలను ప్రారంభించారని చెప్పారు. ఏ సురేష్ ప్రెసిడెంట్ ఏసి ఎ, కే జగదీష్ సెక్రటరీ ఏసీఏ. ఫణి కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ సి ఏ. డాక్టర్ ఆర్ బాబురావు ప్రెసిడెంట్ ఏవిసిఎ, ఎస్ మణికంఠ రావు సెక్రటరీ ఏవి సి ఎ. ఎం వెంకటేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ ఏసిఏ టోర్నమెంట్ డైరెక్టర్ ఎన్ ఉమామహేశ్వరరావు టోర్నమెంట్ కన్వీనర్ ఎం.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాపులుప్పాడలో బయోమైనింగ్ సక్రమంగా నిర్వహించాలి

- ఆ ప్రాంతాన్ని పచ్చదనంతో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం
- విశాఖ నగరానికి స్వచ్ఛ సర్వేక్షన్ 2024 జాతీయ స్థాయిలో ప్రత్యేక
- కేటగిరిలో మినిస్టీరియల్ అవార్డు స్ఫూర్తిదాయకం
- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : విశాఖ నగరంలోగల కాపుల ఉప్పాడ డంపింగ్ యార్డ్ నందు బయో మైనింగ్ నిర్వహణ కార్యక్రమాలు సక్రమంగా జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వహించాల్సిందేనని, ఘన వ్యర్థ పదార్థాలు నిలువచేసే బయో మైనింగ్ చేసిన ప్రదేశంలో పచ్చదనాన్ని పెంపొందించి పర్యాటక ప్రాంతంగా కాపుల ఉప్పాడ డంపింగ్ యార్డ్ ను అభివృద్ధి చేస్తామని స్వచ్చంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జిందాల్ వేస్టు టు ఎనర్జీ ప్లాంట్, జిగ్మా సంస్థ ప్రతినిధులతో కలసి కాపుల ఉప్పాడ డంపింగ్ యార్డులో బయో మైనింగ్ జరుగుచున్న ప్రదేశాన్ని పర్యటించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్వచ్చంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కాపులు ఉప్పాడ దంపింగ్ యార్డులో వ్యర్థ పదార్థాలు నిలువచేసే బయో మైనింగ్ చేయు ప్రదేశాన్ని కలియతిరిగి అక్కడ ఉన్న ల్యాబ్‌లో జరుగుతున్న బయో మైనింగ్ ప్రక్రియను పరిశీలించారు. జులై 11వ తేదీకి 5 ఎకరాలలో 2.01 లక్షల మెట్రిక్ టన్నులు లెగసి వేస్టను బయో మైనింగ్ చేయాలని స్వచ్చంధ్ర కార్పొరేషన్ నిర్ణయించగా ఇప్పటికి జరిగిన 1.63 లక్షల మెట్రిక్ టన్నులు బయో మైనింగ్ ప్రక్రియ ఆలస్యంపై ఆరా తీస్తూ త్వరితగతిన సక్రమంగా బయో మైనింగ్ ప్రక్రియ జరపాలని జిగ్మా సంస్థ నిర్వాహకులకు చైర్మన్ ఆదేశించారు. బయో మైనింగ్ ప్రక్రియ పూర్తయిన ప్రాంతంలో పచ్చదనాన్ని పెంపొందించి ఒక నందనవనంగా పర్యాటక ప్రాంతంగా కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ ను తీర్చిదిద్దడం జరుగుతుందని, ఏరోజు ఉత్పత్తి అయ్యే చెత్తను ఆరోజే ప్రాసెస్ అయ్యే విధానాన్ని తీసుకొస్తామని, డంప్ యార్డ్ ఫ్రీ రాష్ట్రంగా అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యమని చైర్మన్ తెలిపారు. ఆ దిశగా బయోమైనింగ్, విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల పని నాణ్యతలో సూక్ష్మ పరిశీలన ఆన్లైన్ ద్వారా జరుపుతున్నా మన్నారు. త్వరలోనే డ్రోన్ల ద్వారా సర్వే కూడా చేపట్టి ఈ ప్లాంట్లను మరింత అభివృద్ధి దిశగా చర్యలు చేపడతామన్నారు. బయోమైనింగ్ ఈ ప్రాంతంలో పచ్చదనాన్ని పెంపొందించడంలో జీవీఎంసీ కమిషనర్ సృజనాత్మకతతో ప్రత్యేకంగా పైలెట్ ప్రాజెక్టును నిర్వహిస్తారన్నారు. అనంతరం జిందాల్ ప్లాంట్ నిర్వాహకులతో మాట్లాడుతూ 15 మెగా వాట్ల నుండి 20 మెగావాట్ల వరకు విద్యుత్తు తయారీకి కెపాసిటీని కూడా పెంచాలని వారికి ఆదేశించారు. విశాఖ నగరంలో రోజు వస్తున్న 1200 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి నుండి విద్యుత్ తయారీ అద్భుతంగా జరుగుతుందని ఆయన తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు, గాలిలో నాణ్యతను పెంపొందించేందుకు చెత్త తరలింపు ప్రక్రియకు సంబంధించి చెత్త తరలింపుకు ప్రత్యేకంగా 95 విద్యుత్ వాహనాలను అందిస్తామని, మొబైల్ ట్రాన్స్ఫర్ స్టేషన్ అభివృద్ధి దిశగా అవసరమగు కంపాక్టర్‌లను కూడా జీవీఎంసీకి అందిస్తామన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో ఆంధ్ర రాష్ట్రానికి 5 అవార్డులు : స్వచ్ఛభారత్ ధ్యేయంగా స్వచ్ఛ ఆంధ్ర ఉద్యమం చేపట్టి , ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్చంధ్ర కార్యక్రమాలు రాష్ట్రమంతట నిర్వహిస్తూ భారత ప్రధాని ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ అభియాన్ కు ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలిచి ఆంధ్ర రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర దిశగా అభివృద్ధి పరుస్తున్నారని, దాని ఫలితంగా స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో ఆంధ్ర రాష్ట్రానికి జాతీయస్థాయిలో 5 అవార్డులు దక్కడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణం అని చైర్మన్ అన్నారు. సుందరీకరణకు ఆదర్శనగరంగా నిత్యం పరిశుభ్రతతో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్న విశాఖ నగరానికి స్వచ్ఛ సర్వేక్షన్ 2024 జాతీయ స్థాయిలో ప్రత్యేక కేటగిరిలో మినిస్టీరియల్ అవార్డు దక్కడం అభినందనీయమని, అన్ని నగరాలకు స్ఫూర్తిదాయకమని, అను నిత్యం స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తున్న విశాఖ నగర ప్రజల భాగస్వామ్యంతోనే జీవీఎంసీకి స్వచ్ఛ సర్వేక్షన్ 2024కు సంబంధించి ప్రత్యేక కేటగిరీలో జాతీయస్థాయి మినిస్టీరియల్ అవార్డు లభించిందని, విశాఖ నగర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తూ, జీవీఎంసీ కమిషనర్‌కు, యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలను ఈ సందర్భంగా చైర్మన్ తెలియజేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2025లో జాతీయస్థాయిలో విశాఖ నగరం ప్రథమ స్థానమే లక్ష్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా కమిషనర్‌కు చైర్మన్ సూచించారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో విశాఖ నగరానికి జాతీయస్థాయి ప్రత్యేక కేటగిరిలో మినిస్టీరియ అవార్డు రావడం ఆనందదాయకంగా ఉందని, విశాఖ నగరానికి ప్రథమ స్థానం సాధించడమే లక్ష్యంగా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తామని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్‌కుమార్, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీర్ గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ రత్నాకర్ రెడ్డి, సహాయక వైద్యాధికారి డాక్టర్ ఎస్ కిషోర్,జిగ్మా సంస్థ, జిందాల్ సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎల్ సీజన్-4 మారుమూల ప్రాంతాల క్రికెట్ క్రీడాకారులకు చక్కటి అవకాశం

- ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్‌కృష్ణ రంగారావు, ఏసీఏ సెక్రటరీ సానా సతీష్‌బాబు వెల్లడి
- ఆగస్టు 8 నుంచి ఏపీఎల్ సీజన్-4 మ్యాచ్‌లు ప్రారంభం
- ఏపీఎల్ సీజన్-4లో 25 మ్యాచులు వైజాగ్ స్టేడియంలోనే...
- ఈనెల 14న రాడిషన్ బ్లూలో ఏపీఎల్ సీజన్-4 క్రికెట్ ప్లేయర్స్ అక్షన్
- ఐపీఎల్ మ్యాచులు ఆర్గనైజ్ చేసిన టీమ్‌తోనే ఏపీఎల్-4 నిర్వహణ
- ఏసీఏ ఆధ్వర్యంలో త్వరలో వుమెన్ టీ-ట్వంటీ లీగ్ ఏర్పాటు

విశాలాంధ్ర-పీఎం పాలెం : గతంలో నిర్వహించిన ఏపీఎల్ మూడు సీజన్ల కంటే ఏపీఎల్ సీజన్ 4ను చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నాము. క్రికెట్‌లో కొత్త టాలెంట్ ను ప్రోత్సహించడానికి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ఒక చక్కటి వేదికగా నిలుస్తుందని ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు, ఏసీఏ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు అన్నారు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ సీజన్-4 కి సంబంధించి పూర్తి వివరాలు తెలియజేసేందుకు ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ, రాజ్య సభ ఎంపీ సానా సతీష్ బాబు శనివారం నగరంలోని ఏసీఏ వి.డి.సి.ఎ ఇంటర్నెషనల్ క్రికెట్ స్టేడియంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు మాట్లాడుతూ ఆగస్టు 8 నుంచి ప్రారంభం కానున్న ఏపీఎల్ సీజన్-4 మ్యాచ్ లు ఐపీఎల్ తరహాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వున్న క్రికెట్ ప్లేయర్స్ టాలెంట్ ను వెలికి తీయటానికి ఏపీఎల్ వంటి టోర్నమెంట్ లు దోహదపడతాయన్నారు. గతంలో ఫ్రాంచైజీల ఫీజు 75 లక్షలు వుండగా, ఆ ఫీజు రూ.2 కోట్లకు పెరిగిందన్నారు. ఏపీఎల్-4కి 7 ఫ్రాంచైజీలు ముందుకొచ్చాయని, గతంలో 6 ఫ్రాంచైజీలు మాత్రమే వున్నాయన్నారు. ఏపీఎల్-3 సీజన్‌లో 430 మంది ప్లేయర్స్ వేలంలో పాల్గొనగా, ఇప్పుడు 520 మందికి పూల్ పెంచడం జరిగిందన్నారు. వేలంలో పాల్గొనే ప్లేయర్స్‌ను 4 కేటగిరీలో విభజించినట్లు చెప్పారు. ఇందులో గ్రేడ్-ఏలో 21 మంది, గ్రేడ్ బిలో 112 మంది, గ్రేడ్ సి 378 మంది వుంటారని వివరించారు. ఇండియా క్రికెట్ టీమ్‌లో, ఐపీఎల్ లో ఆడిన ప్లేయర్స్ సుమారు 9 మంది టాప్ సీడ్‌లో వుంటారన్నారు. ఏపీఎల్ సీజన్-4కి సంబంధించిన ప్లేయర్స్ అక్షన్ ఈనెల 14వ తేదీన రాడిషన్ బ్లూలో జరుగుతుందన్నారు. మెయిన్ ప్లేయర్స్ ను ఫ్రాంచైజ్ లు రిటేయిన్ చేసుకున్నాయన్నారు. గత సీజన్ లో 15 మ్యాచ్‌లు జరగ్గా, ఈ సీజన్‌లో 21 లీగ్ మ్యాచ్లు, 4 ప్లే ఆఫ్స్ మొత్తం 25 మ్యాచులు జరుగుతాయన్నారు. ఈ ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీలాంటి యంగ్ ప్లేయర్స్ ఏ విధంగా ప్రతిభ కనబరిచారో అలాంటి ప్లేయర్స్ నీ వెలికితీసేందుకు ఏపీఎల్ చక్కటి ప్లాట్ ఫామ్‌గా ఉపయోగపడుతుందన్నారు. డొమెస్టిక్ క్రికెట్ మ్యాచులు ఆడకుండా ఎంతో మంది క్రికెట్ ప్లేయర్స్ ఐపీఎల్‌లో చక్కటి ప్రతిభ చూపించి ఇండియా క్రికెట్ టీమ్‌లో స్థానం సంపాదించారు. అలాగే ఏపీఎల్ లో కూడా ప్రతిభ చూపించిన క్రికెట్ ప్లేయర్స్‌కు ఆంధ్రా క్రికెట్ టీమ్ ఆడే రంజీ మ్యాచ్‌లో అవకాశం కల్పిస్తామన్నారు. ఈ ఏపీఎల్ మ్యాచులు ఒక ప్రముఖ ఛానెల్‌లో లైవ్ ప్రసారం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఏసీఏ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్‌బాబు మాట్లాడుతూ ఏపీఎల్ సీజన్-4లో జరగబోయే 25మ్యాచులు వైజాగ్ స్టేడియంలోనే జరుగుతాయన్నారు. వచ్చే ఏడాది మంగళగిరి, వైజాగ్, కడప స్టేడియాల్లో ఏపీఎల్ మ్యాచులు ప్రాంతాల వారీగా నిర్వహిస్తామన్నారు. ఏపీఎల్ లో క్రికెట్ ప్లేయర్స్ కి ఆడే ఛాన్స్ ఎక్కువగా రావటం కోసం మ్యాచులు పెంచటం జరిగిందని, అలాగే ఏపీఎల్ లో ఆడే క్రికెట్ ప్లేయర్స్ ను ప్రోత్సహించేందుకు కొత్తగా నాలుగైదు అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఐపీఎల్ నిర్వహించిన టీమ్‌తో ఏపీఎల్-4 ఆర్గనైజ్ చేయిస్తున్నట్లు చెప్పారు. ప్రైజ్ మనీ కూడా భారీగానే వుంటుందన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరుపున రాబోయే ఐపీఎల్ సీజన్‌లో వైజాగ్‌కి మరిన్నీ మ్యాచులు తీసుకురావటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైజాగ్ క్రికెట్ గ్రౌండ్‌లో మార్చి నెలలో రెండు ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన క్రికెట్ ప్లేయర్స్ అందరూ స్టేడియం బాగుందని చెప్పటంతో ఎక్కువ మ్యాచులు రావటానికి అవకాశం వుందన్నారు. ఈ స్టేడియంలో ఐసీసీ వుమెన్ వరల్డ్ కప్ కి సంబంధించి 5 క్రికెట్ మ్యాచులు, డిసెంబర్ లో ఇండియా వర్సెస్ సౌతాఫ్రికా వన్డే మ్యాచ్, జనవరిలో ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ టీ-ట్వంటీ మ్యాచ్ జరగనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని మహిళ క్రికెట్ ప్లేయర్స్ ను కూడా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఏసీఏ తన సొంత నిధులతో ఆంధ్రా క్రికెట్ వుమెన్ టీ-ట్వంటీ లీగ్ మ్యాచులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ షెడ్యూల్ త్వరలో విడుదల చేస్తామన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ ప్లేయర్స్ కు అన్ని రకాల సదుపాయలు కల్పించి క్రికెట్ లో రాణించేందుకు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఈ ఏడాది ఏసీఏ నుంచి ఐపీఎల్ కి ఏడెనిమిది మంది క్రికెట్ ప్లేయర్స్ వెళ్లటం జరిగిందని, వచ్చే ఏడాది ఐపీఎల్ కి 15 మందిని పంపించాలనే లక్ష్యంతో ఏసీఏ కృషి చేస్తోందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏసీఏ ఉపాధ్యక్షుడు పి.వెంకట రామ ప్రశాంత్, ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, కౌన్సిలర్ దంతు గౌరు విష్ణు తేజ్‌లతో తదితరులు పాల్గొన్నారు.

16, 17 తేదీల్లో మాస్టర్ ప్లాన్‌పై సలహాల స్వీకరణ

చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్

విశాలాంధ్ర-విశాఖ : ఈనెల 16,17 తేదీల్లో వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్-2041పై సలహాలు, సూచనలు స్వీకరిస్తామని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ తెలిపారు. సిరిపురంలోని వీఎంఆర్డీఏ ప్రధాన కార్యాలయంలోని 3వ అంతస్తు సమావేశ మందిరంలో ఉదయం 11 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని వీఎంఆర్డీఏ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెట్రోపాలిటన్ కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్ కూడా ఇందులో పాల్గొంటారని తెలిపారు.

విద్యుత్ బిల్లును తగ్గించుకోండి : ఈఈ బి.కె.నాయుడు



విశాలాంధ్ర-పెదగంట్యాడ : సోలార్ వల్ల విద్యుత్ బిల్లు తగ్గుతోందని ఏ.పి.ఈ పి డి.సి.ఎల్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె. నాయుడు గృహ యజమానులకు సూచించారు. గాజువాక జోన్ 72వ వార్డు పరిధిలోని శ్రీనగర్‌లో సోలార్ రూఫ్ టాప్ పై శనివారం గృహ యజమానులతో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఈఈ బి కె.నాయుడు మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకుంటే విద్యుత్ బిల్లు ఆదా అవుతుందని అన్నారు. ఈ పథకం ద్వారా ఇంటిపై కప్పుపై సోలార్ బిగించుకుంటే బ్యాంకుల ద్వారా రాయితీ లభిస్తుందని అన్నారు. ఈ పథకానికి తక్కువ వడ్డీకి బ్యాంకు రుణాలు లభిస్తాయని తెలిపారు. 72 వ వార్డు కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 71వ వార్డు కార్పొరేటర్ రాజానా రామారావు, మాజీ కౌన్సిలర్ పప్పు రాజారావు, ఏ.ఈ. డి.చంద్రశేఖర్, జె.ఈ ఎస్.సత్యనారాయణ, సీపీఐ జిల్లా సమితి సభ్యులు జి. ఆనంద్, వార్డు ప్రతినిధులు జె. వీరయ్య, ఎస్.వి.కె పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

లారీ, జెసీబీలను సీజ్ చేసిన పోలీసులు

విశాలాంధ్ర-పద్మనాభం : పద్మనాభం మండలం పోలీస్ వారు తెలియజేసిన సమాచారం మేరకు శనివారం మండలంలోని రేవిడి పంచాయతీ పరిధిలో గల రౌతుల పాలెం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు క్షేత్రస్థాయిలో దాడి చేసి లారీని, జెసిబిను స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై జై సురేష్ తెలిపారు. ఈ విషయమై తదుపరి చర్య నిమిత్తము స్థానిక తహసీల్దార్ కే ఆనందరావుకు నివేదిక సమర్పించినట్లు ఆయన తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM

I.A. 219/2024 in O.S.368/2015

Between
R.J. PAUL
..... **Petitioner/Plaintiff**
And
Sadaram Venkata Surya Prakash & Others
..... **Respondent/Dependants**
To
R15/D15 : Malla Suresh, S/o. Late Malla Chinna Apparao, 45 Yrs., #58-20-41/2, Malla Satish Complex, Opp. Shivalayam, Buthirajupalem, 67th Ward, APSEB Colony, NSTL, Visakhapatnam - 530027.

Please take notice that the above named Petitioner / Plaintiff has instituted the above case against you and same stands posted to 30/7/2025 for your appearance, on that day at 10.30 A.M. you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

Sri Pilla Neelakanta Chakravathi, Advocate
VISAKHAPATNAM
Ph:7382041516

విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజీ : 2
ఆదివారం 13, జూలై 2025

ఎమ్మెల్యేని కలిసిన ఏఎంసి చైర్మన్, సభ్యులు

విశాలాంధ్ర-పద్మనాభం : ఏఎంసి చైర్మన్ రామస్వామి నాయుడు, డైరెక్టర్లు రామలక్ష్మి, గురినాయుడు భీమిలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరిచయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి మూర్తి, ఉప అధ్యక్షులు గోవిందు బాలు, సెక్రటరీ నాని, సన్యాసినాయుడు, ప్రింట్ మీడియా ఇంచార్జ్ నాగరాజు, సోషల్ మీడియా సుబ్బు, ఆనంద్, నాయకులు సురేష్, శ్రీను మరియు వీర మహిళలు యశోద, దేవి మొదలగు నాయకులు పాల్గొన్నారు.

కూటమి పాలనపట్ల ఏ వర్గమూ సంతృప్తిగా లేదు

శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజం

విశాలాంధ్ర-విశాఖ సిటీ : కూటమి పాలన పట్ల ఏ వర్గమూ సంతృప్తిగా లేదు, ఏడాది పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా తయారయిందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా రైతులు సంపాదించుకున్న సంపద అంతా ఆవిరైపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్పష్టం చేశారు. మాటలు తప్ప ప్రభుత్వం నుంచి వీసమెత్తు సాయం కూడా అన్నదాతలకు అందకపోగా, రైతులను అత్యంత అసభ్యకరంగా, హేళన చేస్తూ దండుపాళ్యం బ్యాచ్ అంటూ మాట్లాడడంపై బొత్స తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. రైతు సమస్యలపై వైయస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడినప్పుడే ప్రభుత్వానికి రైతులు గుర్తుకు వస్తున్నారు. చిత్తూరు జిల్లాలో మామిడి రైతులను జగన్మోహన్ రెడ్డి పరామర్శకు వెళ్తే అప్పుడు రైతుల తరపున ఢిల్లీకి వెళ్లాలన్న విషయం చంద్రబాబుకు వారి మంత్రులకు తెలిసింది. రూ.4 సపోర్టింగ్ ప్రైస్ 2,3 లక్షల టన్నులు కొన్నామన్నారు. ఎవరికిచ్చారో చెప్పండి. ఆ పేరుతో మీరు మీ కార్యకర్తలు దోచుకుంటున్నారని విమర్శించారు. పొగాకు రైతుల విషయంలో మేం పరామర్శకు వెళ్లిన తర్వాత ఢిల్లీకి వెళ్లారు, మా పార్టీ అధ్యక్షుడు మిర్చియార్డుకు వెళ్లిన తర్వాత మరలా ఢిల్లీకి వెళ్లారని ఎద్దేవా చేశారు.

దోపిడీని అరికట్టలేకపోతున్న అధినాయకత్వం : మంత్రులు ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని కేబినెట్‌లో ముఖ్యమంత్రే మాట్లాడుతున్నారన్న వార్తలు పత్రికల్లో చూస్తున్నాం. యథా రాజా తథా ప్రజా అన్నట్టు రాజు ఏ రకంగా దోపిడీ చేస్తున్నారో మంత్రులు కూడా అలాగే ఉంటారని వ్యంగ్యంగా అన్నారు. అధినాయకత్వం ఎందుకు దోపిడీని అరికట్టలేకపోతుంది. ఇసుక, మట్టి, మద్యం దోపిడీ, ఖాళీ జాగా కనిపిస్తే కబ్జాలకు తెరతీస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వంలో ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులు నీతిగా ఉన్నట్టు.. కిందనున్న మంత్రులు దోచుకుంటున్నట్టు వాళ్ల అనుకూల మీడియాలో చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రకమైన దోపిడీపై విపక్ష పార్టీగా తీవ్ర ఆక్షేపన వ్యక్తం చేస్తున్నామన్నారు. మీ కూటమి నేతల మాయమాటలు విని ప్రజలు మోసపోయారన్నారు.

అభివృద్ధిలో కాదు డ్రగ్స్‌లో వైజాగ్ అంతర్జాతీయ నగరం : మేం అధికారంలోకి వస్తే గంజాయి పై ఉక్కుపాదం, తీవ్ర చర్యలు అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పారు. చేతలు శూన్యం కాగా.. గంజాయికి తోడు గతంలో కనీవినీ ఎరగని విధంగా విశాఖపట్నంలో ఇప్పుడు డ్రగ్స్ సంస్కృతి కూడా ప్రవేశించిందన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం నుంచి చర్యలు మాత్రం శూన్యం. నిందితులు విషయంలో పోలీసులు సైతం రోజుకొక మాట చెబుతున్నారన్నారు. విశాఖపట్నం నగరాన్ని అభివృద్ధి బదులు డ్రగ్స్ లో అంతర్జాతీయ నగరంగా కూటమి పాలకులు మార్చారని మండిపడ్డారు. గుంటూరులో మా పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పర్యటనలో వాహనం కింద వ్యక్తి పడిన విషయంలో జిల్లా ఎస్పీ ఏ విధంగా ముందొక మాట తర్వాత మరోమాట చెప్పినట్లే ఇక్కడ కూడా అలాగే మాట మారుస్తున్నారన్నారు.

అన్ని రంగాల్లో విఫలం : రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ కనీవినీ ఎరుగని రీతిలో చిన్నారుల హత్యలు, మహిళలపై అకృత్యాలు, అత్యాచారాలు, దాడులకు ప్రధాన కారణం పోలీస్ వ్యవస్థపై గౌరవం, భయం లేకపోవడమేనన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలే వీటికి కారణాలుగా నిలుస్తున్నాయి. టీడీఆర్ బాండ్లు ఇష్టారాజ్యంగా జారీ చేయడంతో పాటు ప్రభుత్వం చేస్తున్న అక్రమాలపై అన్ని పత్రికల్లోనూ వార్తలు చూస్తున్నామన్నారు. గతంలో మా హయాంలో నిలుపుదల చేసిన బాండ్లనే మీరు మరలా ఇప్పుడు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అంటే కేవలం బురద జల్లడానికే మీరు ఆ ఆరోపణలు చేశారా అని ప్రశ్నించారు. విశాఖ భూముల వ్యవహారంపై వేసిన సిట్ రిపోర్టును బయట పెట్టమని నేను గతంలో కూడా లేఖ రాశాను. ఏడాదిగా రాష్ట్రంలో పాలన సాగడం లేదు. ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. సింహాచలంలో చందనోత్సవంలో గోడకూలి ఏడుగురు చనిపోగా... ఇప్పుడు సింహాచలం గిరి ప్రదక్షిణ కంటే ముందు షెడ్డు కూలిపోయింది. కేవలం కాసుల కోసం కక్కుర్తి వల్లే ఇలాంటి తప్పిదాలు జరుగుతున్నాయన్నారు. ఇచ్చిన వాగ్దానాలకు నెరవేర్చడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. రూ.1.50 లక్షల కోట్లకు పైగా అప్పు చేసిన సొమ్ము ఏం చేశారో తెలియడం లేదన్నారు. పీ-4 కార్యక్రమమేంటో ఎవరికీ అర్థం కాదు. మిగిలిన రాష్ట్రాల కంటే మన రాష్ట్ర ఆదాయాలు గణనీయంగా తగ్గిపోయాయన్నారు. ఏపీఎండీసీ బాండ్ల జారీలో ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిందన్నారు.

గ్రీన్ ట్రెండ్స్ సెలూన్' ప్రారంభం

విశాలాంధ్ర-విశాఖపట్నం : హెయిర్ కట్ నుంచి బ్రైడల్ లుక్ వరకు కస్టమర్ల విశ్వాసాన్ని చూరగొన్న 'గ్రీన్ ట్రెండ్స్ సెలూన్' ను గాజువాక చినగంట్యాడలో హనూస్ ఫిలిం ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో సినీ నటి సురభి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుషులు, మహిళల ఆదరణ పొందుతున్న సెలూన్ ఇదన్నారు. ఇక్కడ పని చేస్తున్న వారంతా శిక్షణ తీసుకున్న వారేనన్నారు. ఈ సెలూన్ ఈ ప్రాంతీయుల ఆదరణ పొందాలని అభిలషించారు. ఈ సందర్భంగా ఫ్రాంఛైజీ ప్రతినిధులు బూరాడపతి దివ్య, బాసిరెడ్డి దివ్యా రెడ్డి, అల్లు నీలవేణి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ బ్రాండ్‌కు ఎంతో పేరుందన్నారు. ట్రెండ్ కు అనుగుణంగా హెయిర్ కట్ మా ప్రత్యేకతన్నారు. వినియోగదారుల అభిరుచులను దృష్టిలో పెట్టుకొని సేవలు అందిస్తామన్నారు. కూర్మన్నపాలెంలో మరో సెలూన్ కూడా ఈరోజు ప్రారంభించామన్నారు. ఈ రెండు ప్రాంతాలలో ఉన్న ఈ సెలూన్లను ఆదరించాలని కోరారు. గాజువాక చినగంట్యాడలో ఏర్పాటుచేసిన గ్రీన్ ట్రెండ్స్ ప్రారంభోత్సవానికి సినీ నటి సురభి వస్తున్నారని తెలిసి ఆమె అభిమానులు అక్కడకు చేరుకున్నారు. ఆమె అభిమానుల కోలాహలంతో ఆ ప్రాంతం సందడిగా మారింది.

హైదరాబాద్‌లో జరగనున్న బెంట్లీ ఇన్నోవేషన్ డే

విశాలాంధ్ర-విశాఖపట్నం : స్మార్ట్ సిటీలు, హై స్పీడ్ రైలు నుండి డిజిటల్ నీటి వ్యవస్థలు మరియు స్థిరత్వంతో కూడిన ఇంధన నెట్‌వర్క్‌ల వరకు మౌలిక సదుపాయాల పరంగా పరివర్తన దశలో భారతదేశం ఉంది. హైదరాబాద్‌లో జూలై 17న, దిలీలాహోటల్‌లో, ఇన్నోవేషన్ దేను ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అయిన బెంట్లీ సిస్టమ్స్ నిర్వహించనుంది. భారతదేశం యొక్క మౌలిక సదుపాయాల రంగాలలో అర్థవంతమైన పురోగతిని నడిపిస్తున్న డిజిటల్ ట్విన్స్ మరియు జియోటెక్నికల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను అన్వేషించడానికి ప్రభుత్వం, పరిశ్రమ మరియు సాంకేతిక నాయకులను ఒకచోట చేర్చనుంది. పరిశ్రమ నాయకుల నుండి పరిజ్ఞానంతో కూడిన చర్చలు, డిజిటల్ ట్విన్ అప్లికేషన్‌ల ప్రత్యక్ష ప్రదర్శనలు, డిజిటల్ డెలివరీ, డిజిటల్ ట్విన్స్, జియోటెక్నికల్ ఇంజనీరింగ్ సొల్యూషన్‌లు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఎలా రూపొందించాయి, నిర్మించాయి, నిర్వహిస్తున్నాయి అనే దానిపై ఆకట్టుకునే సెషన్‌లను ఈ కార్యక్రమంతో ఆశించవచ్చు. ఈ సంవత్సరం కార్యక్రమం, రవాణా, నీటి మౌలిక సదుపాయాల కోసం భారతదేశపు దృక్పథాన్ని కూడా పరిశీలిస్తుంది. ఈ రంగాలు ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లను పరిష్కరించడానికి డిజిటల్ ట్విన్స్ పాత్ర, భవిష్యత్ డెలివరీ అవసరాలకు ప్రాజెక్ట్ జీవితకాలాన్ని ఎలా మెరుగుపరచాలన్న దానిపై చర్చలు కేంద్రీకృతమై ఉంటాయి. ఈ కార్యక్రమం నెట్‌వర్కింగ్ హబ్‌గా కూడా పనిచేస్తుంది. భాగస్వామ్యం చేసుకోవటానికి, ఆలోచనలను పంచుకోవడానికి, మౌలిక సదుపాయాల భవిష్యత్తును రూపొందించడానికి ఆసక్తి ఉన్న పరిశ్రమ నిపుణులను ఒకచోట చేర్చుతుంది. బెంట్లీ ఇన్నోవేషన్ డే లో పాల్గొనటానికి ఆసక్తి కలిగిన వ్యక్తులు బెంట్లీ ఇన్నోవేషన్ డే హైదరాబాద్ 2025 వద్ద నమోదు చేసుకోవచ్చు.

కౌన్సిలింగ్ ఒక దగ్గర, పోస్టింగ్ వేరేచోట

- ఉద్యోగుల్లో తీవ్రమైన ఆందోళన
- డి.ఎం.హెచ్.ఓ కార్యాలయం చుట్టూ ఏఎన్ఎంల పడిగాపులు

విశాలాంధ్ర-ఆనందపురం : విశాఖపట్నం జిల్లాలో ఆరోగ్య శాఖ యూపీహెచ్సీ పోస్టింగ్‌లలో అవస్థలు తీవ్రంగా ఆరోపణలు అయితే బయటవడుతున్నాయి. ఇటీవల నిర్వహించిన కౌన్సిలింగ్ ప్రకారం ఎంపికైన సెంటర్లకు బదులుగా, డిఎంహెచ్వో కార్యాలయం విడుదల చేసిన ప్రొసీడింగ్ ఆర్డర్లలో వేరే కేంద్రాలు పేర్కొనడం ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళనకు దారి తీసింది. ఈ విషయంలో బాధిత ఏఎన్ఎంలు డిఎంహెచ్వో కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. "కౌన్సిలింగ్‌లో ఎంపిక చేసుకున్న సెంటర్‌కు కాకుండా వేరే చోట పోస్టింగ్ ఇవ్వడమంటే మా భవిష్యత్తుతో ఆడుకోవడమే," అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.

తప్పు కంప్యూటర్ లోపమా..? ఉద్యోగులు అధికారులు వద్ద వివరణ కోరగా, "కంప్యూటర్ లోపం వల్ల ఈ తప్పిదం జరిగింది. త్వరలో సరిచేసిన రివైజ్డ్ ఆర్డర్లు జారీ చేస్తాం," అని డిఎంహెచ్వో సిబ్బంది చెప్పినట్టు ఉద్యోగులు తెలిపారు. అయితే ఇప్పటికే కౌన్సిలింగ్ జూలై 3న జరిగి, ప్రొసీడింగ్‌లు జూలై 11న విడుదల కావడంతో, వీటిలో ఉన్న లోపాలు తీవ్ర అసంతృప్తికి కారణమయ్యాయి.

చేతివాటమే మేలా..? ఈ వ్యవహారంలో అధికారులు ఇష్టానుసారంగా బదిలీలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉద్యోగుల నుంచి బలంగావినిపిస్తున్నాయి. మెరిట్ ప్రామాణికాలను పట్టించుకోకుండా, కౌన్సిలింగ్‌లో ఎంపికైన సెంటర్లను విస్మరించి, తనకు నచ్చిన సిబ్బందికి ఇష్టమైన చోట పోస్టింగ్ ఇవ్వడం జరుగుతోందని వారు ఆరోపిస్తున్నారు.

సత్వర చర్యలకే డిమాండ్ : ఇప్పటికీ రివైజ్డ్ ఆర్డర్లు రాకపోవడం వల్ల తమ సర్వీసు భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంటుందన్న భయంతో ఉద్యోగులు వున్నారు. ఈ సమస్యపై తక్షణమే తగిన చర్యలు తీసుకొని, అధికారుల నిర్లక్ష్యాన్ని కట్టడి చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

ఆర్ఎస్ ప్లే స్కూల్‌లో పసుపు రంగు దినోత్సవం

విశాలాంధ్ర-పెదగంట్యాద : ఈరోజు గుడివాడ అప్పన్న కాలనీ ఆర్ఎస్ ప్లే స్కూల్‌లో చిన్నారులు ఎల్లో డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కర్ రావు పసుపు రంగు విశిష్టను వివరించారు. పసుపు రంగు శుభ సూచిక అని, సంతోషం, ఆనందంలకు ప్రతిరూపం అని తెలిపారు. నర్సరీ, యల్ కె జి, యూ కె జి చిన్నారులు పసుపు రంగు దుస్తులు ధరించి, పసుపు రంగు వివిధ రకాలైన పండ్లు, కూరగాయలు, పక్షులు ఆకృతులు తయారు చేసి ప్రదర్శించి వాటి విశిష్టతను వివరించారు. పాఠశాల ఆవరణ అంతా పసుపు మయం చేసి పసుపు రంగు విశిష్టతను పాటలరూపంలో వివరిస్తూ చేసిన డాన్సులు ఎంతగానో శ్రోతలను ఆకట్టుకున్నాయి. చిన్నారులు ఆహ్లాదంగా, సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చిన్నారులు, టీచర్స్ సత్యవతి, సుధ, అపర్ణ, శిరీష, సునీత మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లు తిరస్కరించండి : సీపీఎం

విశాలాంధ్ర-పెందుర్తి : అదానీ ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఇళ్లకు బిగించకుండా ప్రజలు తిరస్కరించాలని సిపిఎం గోపాలపట్నం జోన్ కార్యదర్శి బి జగన్ పిలుపు నిచ్చారు. అదానీ స్మార్ట్ మీటర్లు వద్దు - పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ జీవియంసి 97వ వార్డు కార్మికనగర్‌లో శనివారం ఉదయం పాదయాత్ర నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన జగన్ మాట్లాడుతూ ప్రజలు తాము వినియోగించిన విద్యుత్‌కు బిల్లులు చెల్లిస్తున్నారని, విద్యుత్ సంస్థ బిగించిన మీటర్ల రీడింగును తమ సిబ్బంది ద్వారా తీయిస్తూ బిల్లులు వసూలు చేస్తోందని తెలిపారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా జరుగుతున్న ఈప్రక్రియను అదానీ ప్రయోజనాలకు అనుగుణంగా రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం మారుస్తోందని దుయ్యబట్టారు. పనిచేస్తున్న మీటర్లను తొలగించి అదానీ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను పరిశ్రమలకు, వాణిజ్య సముదాయాలకు, చిరువ్యాపారులకు బిగించారని, ఇప్పుడు అపార్టు మెంట్లకు, ప్రజల ఇళ్లకు బిగించడానికి సిద్ధపడ్డారని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ జోన్ నాయకులు బి.వెంకట్రావు, బి.రమణి, కే అప్పలనాయుడు గ్రామ నాయకులు రామారావు, ఈశ్వర్ రావు, నాయుడు, గోపి, ఈశ్వరరావు, మహేష్, రాజు, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

అమేజాన్ ప్రైమ్ డే 2025 ప్రారంభం

విశాలాంధ్ర-విశాఖపట్నం : అమేజాన్ ఇండియా సంవత్సరంలో తమ అత్యంతగా వేచి ఉన్న షాపింగ్ ఉత్సవం ప్రైమ్ డే 2025ని ప్రైమ్ సభ్యుల కోసం ప్రారంభించనుంది. జూలై 12న ఉదయం 12:00 గంటల నుండి జూలై 14 రాత్రి 11:59 వరకు ఇది అమల్లో ఉంటుంది. కస్టమర్లు 72 గంటల ఉత్తమమైన డీల్స్, బ్లాక్ బస్టర్ విడుదలలు, స్మార్ట్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్ & బ్యూటీ, హోమ్ %ం% కిచెన్, కిరాణా మరియు ఇంకా ఎన్నో శ్రేణుల్లో వేగవంతమైన డెలివరీ వేగాలను కస్టమర్లు ఆనందించవచ్చు. ప్రైమ్ డే 2025 డీల్స్ మరియు కొత్త ఉత్పత్తి విడుదలలు! ప్రైమ్ డే సమయంలో కస్టమర్లు శ్రేణుల్లో గొప్ప డీల్స్‌ను పాల్గొంటున్న విక్రేతలు మరియు బ్రాండ్స్ నుండి ఇక్కడ పొందవచ్చు. మూడు రోజులు, మూడు రెట్ల ఉత్సాహం. ఈ ఏడాది, ప్రైమ్ డే 2025 ఇంతకు ముందు లేని విధంగా అతి పెద్ద డీల్స్, అద్భుతమైన విడుదలలు, వినోదం మరియు ఆదాలను తెచ్చింది. ప్రముఖ బ్రాండ్స్ నుండి కొత్త విడుదలలు మరియు డీల్స్ 400కి పైగా ప్రముఖ భారతదేశపు & అంతర్జాతీయ బ్రాండ్స్ నుండి, స్మార్ట్ ఫోన్స్, ఎలక్ట్రానిక్స్ మరియు ఉపకరణాలు, ఫ్యాషన్, బ్యూటీ ఉత్పత్తులు, హోమ్ అండ్ కిచెన్ అవసరాలు, కిరాణా మరియు ఇంకా ఎన్నో వాటితో సహా శ్రేణులతో పాటు ప్రైమ్ సభ్యులు వేలాది కొత్త ఉత్పత్తులను త్వరగా యాక్సస్ చేయవచ్చు ప్రముఖ భాగస్వామ బ్యాంక్స్ నుండి ఉత్తేజభరితమైన ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ %ం% డెబిట్ కార్డ్స్, ఎస్బిఐ కార్డ్స్ మరియు ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్స్ మరియు ఎస్బిఐ క్రెడిట్ కార్డ్స్ పై ఈఎంఐ లావాదేవీలను ఉపయోగించి చేసిన చెల్లింపుల పై భారీగా 10 శాతం వరకు ఆదాలు పొందండి. బ్లాక్ బస్టర్ ఎంటర్టైన్మెంట్: ప్రైమ్ వీడియో ఉత్తేజభరితమైన 17 భారతదేశపు మరియు అంతర్జాతీయ సిరీస్ యొక్క శ్రేణిని మరియు బహుళ భాషల్లో మూవీస్ ను ఈ ప్రైమ్ డే వరకు ప్రకటించింది. ప్రైమ్ సభ్యులు యుఎస్, జపాన్ మరియు కొరియా సహా భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా ఉత్తమమైన వినోదాన్ని ఆనందించవచ్చు అని అమెజాన్ ప్రైమ్ డే ప్రతినిధి చెప్పారు.

మనువాద ఫాసిజానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు చేయాలి

కారంచేడు ఉద్యమ సామాజిక కార్యకర్త భగత్‌సింగ్

విశాలంధ్ర-విశాఖ కలెక్టరేట్ : మనువాద కార్పొరేట్ పాసిజానికి వ్యతిరేకంగా ప్రజా దళిత పౌర సంఘాలు సమరశీల పోరాటాలు చేయాలని కారంచేడు ఉద్యమ సామాజిక కార్యకర్త భగత్ సింగ్ పిలుపునిచ్చారు. కారంచేడు దళిత అమరవీరుల 40వ వర్ధంతి సభ సిపిఐ (యం.యల్) న్యూ డెమొక్రసీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం పౌర గ్రంథాలయంలో జరిగింది. సభలో ఆయన ప్రసంగిస్తూ కారంచేడులో 1985 జూలై 17న దళితుల నెత్తురు ఏరులై పారిందని ఒక పథకం ప్రకారం చుట్టుపక్కల గ్రామాల కమ్మ భూస్వామ్య వర్గం అధికారమదంతో జరిపిన దాడిలో 5గురు దళితులు అసువులు బాశారని తెలిపారు. కత్తులు బరిసెలు, గొడ్డలు, ఈటెలు, దుడ్డు కర్రలతో జులై 17న.ఉదయాన్నే మాదిగ పల్లెను చుట్టుముట్టి ఊరిపై అన్ని వైపుల నుండి వందలాది మంది ట్రాక్టర్లు, బైకులతో సమీకరించబడి భయానక దాడి చేశారని వివరించారు. తిరగబడే, తప్పించుకునే అవకాశం లేకుండా తమను ప్రశ్నిస్తున్న దళితవాడపై కక్షగట్టి మూకుమ్మడి హత్యాకాండ, అత్యాచారాల పరంపరకు ఆ అగ్రకుల ఉన్మాదులు పూనుకున్నారని చెప్పారు. మరెవ్వరూ తిరిగి తమ వైపు తలెత్తకూడదనే లక్ష్యంతో కుట్రపూరితంగా, ఉద్దేశ్యపూర్వకంగా హత్యలు చేయడంతో పాటు ఇళ్ళను, సామాన్లను ధ్వంసం చేశారని తెలిపారు. ఈ క్రూరమైన దాడిలో దుడ్డు రమేష్, తేళ్ల మోషే, తేళ్ల ముత్తయ్య, తేళ్ల యెహెూషువ, దుడ్డు వందనం, దుడ్డు అబ్రహం చంపబడ్డారని దాదాపు 100 మందిని వెంటపడి వేటాడి తీవ్రంగా గాయపరిచి మహిళలపై అత్యాచారాలు చేశారని నాటి సంగతులను గుర్తు చేశారు. ఘటనకు ప్రధాన సాక్షిగా ఉన్న దుడ్డు వందనం తల్లి ఆలీసమ్మను 6వ వ్యక్తిని సాక్ష్యాలను లేకుండా చేయడానికి నిద్రిస్తుండగానే ఇంట్లోనే ఆమెను హత్య చేశారని వివరించారు. ఈ హత్యాకాండకు సూత్రధారి దగ్గుబాటి చెంచురామయ్య వియ్యంకుడు కూడా అయిన అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావును, బాధితుల పరామర్శకు, పరిహారాల చెల్లింపుకు కూడా ఆ నాడు దళితులు అడుగు పెట్టనీయలేదన్నారు. ఆ నాటి ఉద్యమానికి దళిత సంఘాలు, అంబేద్కర్ సంఘాలు, విప్లవ పార్టీలు, విప్లవ సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు బాధిత దళితులకు అండగా నిలిచాయని తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ రాష్ట్ర నాయకులు వై కొండయ్య మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు తమ ఏజెండాను శక్తివంతంగా అమలు చేయాలంటే, ప్రజల మధ్య విద్వేషాలను సృష్టించే, వారిని విభజించే, ప్రజా పోరాటాలను దెబ్బతీయ గలిగే శక్తులను అన్వేషించాయని తెలిపారు. సావిత్రిబాయి పూలే ట్రస్ట్ చైర్ పర్సన్ గూడూరు సీతామహాలక్ష్మి మాట్లాడుతూ చాతుర్వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థలకు వ్యతిరేకంగా చరిత్రలో బుద్ధుడు, చార్వాకులు, జైన్లు, ఆధునికంలో మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే, ఫాతిమా, సంత్ రవిదాస్, అయ్యంకాళీ, అయోతీ దాస్, కుసుమ ధర్మన్న, పెరియారు, సాహు మహారాజ్, అంబేద్కర్ లాంటి మహనీయులు త్యాగపూరిత పోరాటాలు నిర్వహించారని తెలిపారు. న్యూ డెమొక్రసీ కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేకదాడులు ఇటీవల కాలంలో దళితులపై పెరిగాయని తెలిపారు. న్యూ డెమొక్రసీ ఏరియా కమిటీ నాయకులు కె.నిర్మల అధ్యక్షత జరిగిన సభలో కె.చిన్నారావు (భీం సేన వార్ అధ్యక్షులు), ఎం లక్ష్మి (పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు), ఎస్.వి.రమణ (దళిత విముక్తి కన్వీనర్), జీడి సారయ్య (భారత నాస్తిక సమాజం), దేవా (ప్రజాపోరు) ప్రసంగించగా అధిక సంఖ్యలో సంఘాల నేతలు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు. అరుణోదయ కళాకారులు కారంచేడు అమరుల గురించి పాడిన పాటలు, దళిత చైతన్య పాటలు సభికులను ఉత్తేజపరిచాయి.

టాటా న్యూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌తో భాగస్వామ్యం చేసుకున్న జొమాటో

విశాలాంధ్ర-విశాఖపట్నం : లక్షలాది మంది భారతీయులకు ఫుడ్ ఆర్డరింగ్ అనుభవాన్ని మరింతగా మెరుగుపరచడానికి చేపట్టిన ఒక ముఖ్యమైన చర్యలో భాగంగా ఫుడ్ ఆర్డరింగ్ మరియు డెలివరీ ప్లాట్‌ఫామ్ అయిన జొమాటో, టాటా డిజిటల్‌తో భాగస్వామ్యాన్ని చేసుకున్నట్లు వెల్లడించింది. ఈ భాగస్వామ్యంతో టాటా డిజిటల్ యొక్క కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్-టాటా న్యూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ క్రెడిట్ కార్డ్ (న్యూకార్డ్) ను ఉపయోగించి జొమాటోలో తమ ఫుడ్ ఆర్డర్‌ల కోసం చెల్లించే వినియోగదారులకు అసాధారణ విలువను తీసుకురావడానికి రూపొందించిన డిస్కౌంట్ ఆఫర్ ప్రోగ్రామ్‌ను పరిచయం చేస్తుంది. టాటా న్యూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ క్రెడిట్ కార్డ్ (న్యూకార్డ్)లో టాటా డిజిటల్ కో-బ్రాండింగ్ భాగస్వామి కాగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ కార్డ్ జారీదారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా, జొమాటోలోన్యూకార్డ్‌ని ఉపయోగించే కస్టమర్‌లు ఇప్పుడు ప్లాట్‌ఫామ్ ద్వారా చేసే ప్రతి లావాదేవీపై జొమాటో మనీ రూపంలో 10% వరకు క్యాష్‌బ్యాక్‌ను పొందుతారు. ఈ ఆఫర్ 99 రూపాయలు కనీస ఆర్డర్ విలువతో అన్ని ఫుడ్ డెలివరీ ఆర్డర్‌లపై చెల్లుబాటు అవుతుంది. ఈ క్రెడిట్‌లను భవిష్యత్ ఆర్డర్‌ల కోసం సౌకర్యవంతంగా ఉపయోగించవచ్చు, ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసిన ఆహార ధరను ఇది సమర్థవంతంగా తగ్గిస్తుంది మరియు పునరావృత కొనుగోళ్లను ప్రోత్సహిస్తుంది. ఈ భాగస్వామ్యం, వినియోగదారుల సౌలభ్యాన్ని మెరుగుపరచడంతోపాటు టాటా డిజిటల్ యొక్క డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థతో అనుబంధాన్ని మరింతగా పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. న్యూకార్డ్ వినియోగదారులు జొమాటోలో రివార్డుల నుండి ప్రయోజనం పొందడమే కాకుండా, న్యూకాయిన్‌లను కూడా పొందుతారు, వీటిని టాటా న్యూ యాప్‌లో అందుబాటులో ఉన్న వివిధ రకాల ఉత్పత్తులు మరియు సేవలలో రీడీమ్ చేసుకోవచ్చు.

ప్రభుత్వ రంగ సంస్థలను పటిష్టంచేసే దిశగా చర్యలు

- పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ చైర్మన్ కూన రవికుమార్
- విశాఖ పర్యటనలో 12 ప్రభుత్వ సంస్థలపై సమీక్షించిన కమిటీ
- పదహారేళ్ల తర్వాత జరుగుతున్న కమిటీ సమావేశాలు : చైర్మన్ కూన రవికుమార్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలను పటిష్టపరచడమే లక్ష్యంగా అవసరమైన సూచనలను ప్రభుత్వానికి చేస్తామని ఏ.పి.లెజిస్లేచర్ కు చెందిన పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని ప్రభుత్వ రంగసంస్థలు కొన్నేళ్లుగా తమ సంస్థల ఆడిట్ నివేదికలను, వార్షిక నివేదికలను అసెంబ్లీకి సమర్పించడం లేదనే విషయాన్ని తమ కమిటీ సమీక్షలో గుర్తించామన్నారు. రెండు రోజులపాటు విశాఖపట్నంలో జరిపిన పర్యటనలో 12 సంస్థల కార్యకలాపాలపై సమీక్షించి వాటి పనితీరు, నిర్వహణ, ఆయా సంస్థల ఆడిట్ గురించి తెలుసుకున్నామని తెలిపారు. ప్రతి సంస్థ తమ కార్యక్రమాలను ప్రతి ఏటా ఆడిట్ చేయించి ఆ నివేదికలను తదుపరి సంవత్సరంలో అసెంబ్లీకి సమర్పించాల్సి వుంటుందన్నారు. పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ సమావేశాలు 2009 తర్వాత ఇప్పుడే జరుగుతున్నాయని చెప్పారు. తమ కమిటీ మొదటి సమావేశాన్ని తిరుపతిలో నిర్వహించామని తదుపరి సమావేశం అమరావతిలో ప్రభుత్వ రంగసంస్థల అత్యున్నత స్థాయి అధికారులతో నిర్వహిస్తామన్నారు. జిల్లాలో రెండు రోజులపాటు ప్రభుత్వరంగ సంస్థల ఉన్నతాధికారులతో పూర్తిస్థాయిలో సమీక్షలు జరిపిన కమిటీ తమ సమీక్షల్లో గుర్తించిన అంశాలను శనివారం కలెక్టర్ కార్యాలయంలో కమిటీ సభ్యులు నడికుదిటి ఈశ్వరరావు, వర్ల కుమార్ రాజాలతో కలసి నిర్వహించిన పత్రికా, మీడియా సమావేశంలో కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సంస్థలు తమ అంతర్గత ఆడిట్ నిర్వహించి తదుపరి ఏ.జి. ఆడిట్ జరిపించి ఆ నివేదికలను ఉభయ సభలకు సమర్పించాల్సి వుంటుందన్నారు. తమ కమిటీ జరిపిన సమీక్షల సందర్భంగా గిరిజన సహకారసంస్థ గత పదేళ్లుగా, మెడ్‌టెక్ జోన్, మెడ్‌వ్యాలీ, ఏప్పరెల్ పార్క్ తదితర సంస్థలు ఆరేళ్లుగా, ఆర్టీసీ ఐదేళ్లుగా, పర్యాటక సంస్థ, గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ నాలుగేళ్లుగా ఆడిట్ నివేదికలను సమర్పించలేదని గుర్తించామన్నారు. రాష్ట్రంలో 178 ప్రభుత్వరంగ సంస్థలు వున్నాయని, ఈ సంస్థలన్నింటి కార్యకలాపాలపై తమ కమిటీ సమీక్షిస్తుందని ఛైర్మన్ కూన రవికుమార్ చెప్పారు. ఈ కమిటీపై అధికారుల్లో సరైన అవగాహన లేని కారణంగా తమ కమిటీకి అవసరమైన ఆడిట్ నివేదికలు, వార్షిక నివేదికలు తదితర పూర్తి సమాచారం అందజేయలేకపోయారని చెప్పారు. ఆయా ప్రభుత్వ రంగసంస్థల నుంచి పూర్తి సమాచారాన్ని రప్పించేందుకు అమరావతిలో రాష్ట్ర స్థాయిలో మరో సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వరంగ సంస్థల పనితీరు, వాటి సామర్థ్యం, వాటికున్న ఆస్తులు, అప్పులు, వాటి వార్షిక నివేదికలు తదితర అన్ని అంశాలను తమ కమిటీ పరిశీలన, సమీక్ష చేస్తుందన్నారు. అన్ని సంస్థలు ఏ.జి. ఆడిట్ నిర్వహించిన తర్వాత సంబంధిత ఆడిట్‌లో వ్యక్తమైన అభ్యంతరాలను పరిష్కరించి తదుపరి నివేదికలను అసెంబ్లీకి సమర్పించాల్సి వుంటుందన్నారు.

రెండో రోజు ఆరు సంస్థలపై కమిటీ సమీక్ష : జిల్లాలో పర్యటిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ రంగసంస్థల కమిటీ శనివారం రెండో రోజు కలెక్టర్ కార్యాలయంలో మరో ఆరు ప్రభుత్వ సంస్థలపై సమీక్షించింది. తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఏ.పి.మెడ్ వ్యాలీ, బయో వ్యాలీ, గిరిజన సహకార సంస్థ, ఏప్పారెల్ పార్కు, ఆర్టీసీ తదితర సంస్థ కార్యకలాపాలు, ఆర్థిక నివేదికలపై కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ ఆధ్వర్యంలో సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ ఐజాక్ బాషా, కమిటీ సభ్యులుగా వున్న శాసనసభ్యులు నడికుదిటి ఈశ్వరరావు, ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు, అయితాబత్తుల ఆనందరావు, గిడ్డి సత్యనారాయణ, వర్ల కుమార్ రాజా తదితరులతో కలసి సమీక్షించారు. ఉదయం తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్షించారు. సంస్థ సి.ఎం.డి ఇమ్మడి పృథ్వీతేజ్ తమ సంస్థ కార్యకలాపాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కమిటీకి వివరించారు. విద్యుత్ సంస్థ సమస్యలపై కమిటీ సభ్యులు ఆరా తీశారు. తమ సంస్థలో లైన్‌మెన్లు, ఏ.ఇ.ల కొరత అధికంగా వుందని దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే రిక్రూట్‌మెంట్ కు అవకాశం కల్పించాల్సి వుందని తెలిపారు. మెడ్ వ్యాలీపై సంస్థ సి.ఇ.ఓ. దిలీప్ కుమార్ చేకూరి, బయో వ్యాలీపై సి.ఇ.ఓ. డా.సుశీల, గిరిజన సహకార సంస్థపై జి.ఎం. సంధ్యారాణి, ఏప్పరెల్ పార్కుపై చేనేత జౌళిశాఖ ఏ.డి. మురళీకృష్ణ తదితరులు వివరించారు. ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. సంస్థ తరపున జోనల్ అధికారి అయిన ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ హాజరుకాకపోవడంపై అసంతృప్తి వ్యక్తంచేస్తూ తదుపరి సమావేశానికి ఇ.డి. హాజరు కావలసి వుంటుందని ఛైర్మన్ రవికుమార్ స్పష్టం చేశారు. సమావేశంలో కమిటీ సంయుక్త కార్యదర్శి పి.వి.సుబ్బారెడ్డి, వి.ఎం.ఆర్.డి.ఏ సంయుక్త కమిషనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు-ప్రభుత్వానికి వారిదిగా 'తెలుగు శక్తి' నిలుస్తుంది

-రాజకీయ బ్రోకర్లను, దళారులను తరిమి కొట్టడమే ధ్యేయంగా పనిచేస్తా
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాలాంధ్ర-విశాఖ సిటీ : ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా తెలుగు శక్తి నిలుస్తుందని తెలుగు శక్తి అధ్యక్షుడు పేర్కొన్నారు. ప్రజలకు సేవకులుగా ఉండాల్సిన ప్రజా ప్రతినిధులు వారి అనుచరులు పీడిస్తున్నారని, దండుకోవడం, దోచుకోవడం, భూ కబ్జాలు చేస్తున్నారని విమర్శించారు. వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ప్రజా ప్రతినిధులు అనుచరులు నుంచి వస్తున్న వత్తిడి వల్ల నలిగిపోతున్నారని, పూర్తి స్థాయిలో పని చేయలేక పోతున్నారన్నారు. ప్రజలు భయపడకుండా ధైర్యంగా ఆధారాలతో తమ సమస్యను మా దృష్టికి తీసుకొస్తే వారికి న్యాయం జరిగేటట్టు చేస్తామన్నారు. gajuwakavictims@gmail.com అనే ఈ-మెయిల్ కు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. గాజువాక లో ప్రజా ప్రతినిధులు వెనుక ఉన్న అనుచరులు కబ్జాలు, సెటిల్మెంట్లు చేసిన ఈ-మెయిల్ కు పంపిస్తే తెలుగు శక్తి టీం వారిని సంప్రదించి తగిన పరిష్కారం చూపిస్తుంది అన్నారు. గాజువాక కు దశ దిశగా నిలిచి ఒక నూతన అధ్యాయాన్ని సుపరిపాలన అందే విధంగా కృషి చేస్తామన్నారు. స్టీల్ ప్లాంట్ సమస్యలు, ఆర్ కార్డు ఉన్న నిర్వాసితులు తమ సమస్యలను ఈ- మెయిల్ చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పఫూర్ నికుంజ్, వి.వంశీ, కే.వినోద్ తదితరులు పాల్గొన్నారు.